ఝరాసంగంలో కుక్కల బెడద

ఝరాసంగం, నవంబరు 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కుక్కల బెడద అధికమయింది. రోడ్డుపై పదుల సంఖ్యలో కుక్కలు సంచరిస్తుండటంతో అటుగా వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని పార్వతీ దేవి సమేత శ్రీ కేతకి సంగమేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు నిత్యం వందల సంఖ్యలో ఆలయానికి చేరుకుని తమ మొక్కుబడులు చెల్లించుకుంటూ ఉంటారు. ఆలయం నుంచి ప్రసాదాలు చేతపట్టుకుని తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు బస్టాండు, ఆటో స్టాండుల వద్దకు వస్తున్న భక్తులను (ప్రసాద పొట్టాలు, డబ్బులు) వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయి. తల్దిండ్రులు తమ ప్రాణాలను అరచేతిలలో పెట్టుకుని చిన్నారులను పాఠశాలలకు పంపుతున్నారు. కుక్కలు కాటే వేస్తే భవిష్యత్తు అందాకారంగా మూరుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై కుక్కల సంచారాన్ని అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులతో పాట ఆలయానికి వచ్చే భక్తులు వినతి చేస్తున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

శాస్త్రీయ ఆలోచనల పెంపులో టీచర్ల పాత్ర చాలా కీలకం
జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు

సిద్దిపేట రూరల్, నవంబరు 24, ప్రభాతవార్త : విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించటంతో పాటు సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు మొలుగు బాలరాజు, జిల్లా అధ్యక్షులు తుమ్మ సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజులు అన్నారు. ప్రపంచ జీవనపరిణామ దినోత్సవం సందర్భంగా ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో జీవనపరిణామ సిద్దాంత ప్రచారోద్యమం గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో అనేక సదస్సులు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక, యుటిఎఫ్, ప్రతినిధులు రామచంద్రం, ప్రశాంత్, ప్రవీణ్, యాదగిరి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, రవి, యాదగిరి, కనకయ్య, రవీందర్, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సర్వే డేటా ఎంట్రీ కీలకమైంది
-డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 24 ప్రభాతవార్త: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలె త్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలల్లో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మొత్తం క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సారించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, సీపీవో బద్రీనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో..

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డిబ్యూరో నవంబరు 24,ప్రభాతవార్త: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సర్వే పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. వలస కుటుంబాలు డోర్ లాక్ కుటుంబాలను గ్రామాలకు పిలిపించి సర్వే జరుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో, సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు ఇతర జిల్లా ఉన్నతాధికారులు ఆయా మండలాలలో పర్యటించినప్పుడు తరచూ సంక్షేమ వసతి గృహాలను, సంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసేలా ఆదేశించినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ వసతిగృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి : కలెక్టర్

హుస్నాబాద్‌రూరల్, నవంబరు24, ప్రభాతవార్త

ప్రజా పాలన విజయోత్సవాలు 2024లో భాగంగా నేడు(సోమవారం) రోజున హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించనున్న సాంస్కృతిక కళాప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్న ం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హారవుతున్నారన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు 60 మంది కళాకారులతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో సంవత్సరంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్ఎంపి వైద్యుల ఆగడాలు

రోగులకు స్టెరాయిడ్ ఇంజక్షన్‌లు ఇష్టారీతిగా ఆపరేషన్లు సీజ్ చేసినా యథేచ్ఛగా ఆసుపత్రులను తెరుస్తూ వైద్యం చోద్యం చూస్తున్న అధికారులు

వైద్యం చేస్తున్న ఆర్ఎంపీ వైద్యుడు (ఫైల్)

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 24 ప్రభాతవార్త: గుమ్మడిదల మండలంలో ఇష్టారీతిగా ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్‌గా చెలామణి అవుతూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అనుమతులు కేవలం ప్రథమ చికిత్స చేసేందుకే ఉన్నప్పటికీ డాక్టర్‌లుగా చెలామణి అవుతూ వార్డులుగా విభజించి మెయిల్ వార్డ్, ఫిమేల్ వార్డ్ అంటూ బెడ్లను ఏర్పాటు చేసి యథేచ్ఛగా ఆర్ఎంపీ వైద్యులే డాక్టర్‌లుగా చెలామణి అవుతూ ఆపరేషన్లు చేస్తున్నవైనం. జిల్లా అధికారులు పలుమార్లు హెచ్చరించి సీజ్ చేసినా మాఫియాగా ఏర్పడి అధికారులను సైతం లెక్కచేయకుండా బెదిరిస్తున్నట్లు కింది స్థాయి అధికారుల గుసగుసలు వినిపిస్తున్నాయి. పేరు బోర్డులో ప్రథమ చికిత్స కేంద్రం అని రాయాల్సింది పోయి ఆసుపత్రి అని బోర్డుపై రాయడంతో రోగులు వారిని సంప్రదిస్తున్నారు. పరిశ్రమలో ఏర్పాటు చేసుకునే ప్రథమ చికిత్సకు ఇలాంటి వారిని నెల వారీగా తక్కువ జీతానికి నియమించుకొని పై అధికారులకు తూతూ మంత్రంగా కంపెనీ అనుమతులకు వీరిని చూపిస్తూ కాలం గడుపుతున్నారు. అధికారులు ఎవరైనా పరిశ్రమలో తనిఖీలకు వచ్చినప్పుడు మాత్రమే వీరిని చూపిస్తుంటారు. ప్రధానంగా గుమ్మడిదల మండలంలో అన్నారం, దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల, నల్లవల్లి, కానుకుంట గ్రామాలలోనే అధిక సంఖ్యలో హాస్పిటల్స్ ఉన్నాయి. ఆర్థిక పరిస్థితి బాగోలేని రోగులే వీరి టార్గెట్. ఇటుక బట్టీలో పని చేసే కూటి కోసం వచ్చిన వారు పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఉద్యోగాల కోసం కడుపు చేత పట్టుకుని వచ్చిన వారికి వైద్య ఖర్చులు భారంగా అవుతాయి. పెద్ద హాస్పిటల్‌కి వెళ్లి వైద్యం చేయించుకోలేని వారు చిన్న చిన్న ఆసుపత్రులను వైద్య చికిత్స కోసం సంప్రదించడం జరుగుతుంది. ఇలాంటి వారే వారికి కావాల్సింది.. వారే ముఖ్య ఆదాయం. ఈ వైద్యం వికటించి చనిపోయిన దాఖలాలు మండలంలో చాలానే ఉన్నాయి. లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని కేసులు కాకుండా చాలానే ఇప్పటివరకు జరిగాయి. యువత చెడు తప్పులు తిరిగి అబార్షన్ చేయించుకోవాలన్న వీరినే సంప్రదిస్తారు. చిన్నపాటి ఆరోగ్యం క్షీణించి వీరిని సంప్రదిస్తే అతి ప్రమాదకరమైన ఇంజక్షన్ స్టెరాయిడ్ అధిక మోతాదులో ఇస్తూ తక్షణమే ఉపశమనం కలిగించే ఈ మందు రోగులకు ప్రాణాంతకం. జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు ఇలాంటి మందులు దొరికిన సంఘటనలో ఎన్నో ఉన్నాయి. గత కొద్ది రోజుల క్రితం జిల్లా అధికారుల తనిఖీలలో భారీగానే మందులు, సెలైన్లు, ప్రాణాంతక థైరాయిడ్ ఇంజక్షన్‌లు దొరికాయి. తూతూ మంత్రంగా బాండ్‌పై ఇకా మీదట మేము కేవలం ప్రథమ చికిత్స చేస్తామని రాయించి ఇచ్చారు. అది కేవలం రాయడం మట్టుకే, ఆచరణలో ఏమాత్రం లేదు. ఇప్పటికైనా నిబంధనలు అతిక్రమించి నడిపే ఆసుపత్రులను జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించి కఠినమైన చర్యలు తీసుకొని ప్రజలను కాపాడాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

ప్రథమ చికిత్స కేంద్రంలో బెడ్‌లను ఏర్పాటు చేసిన దృశ్యం (ఫైల్)

నేటి నుండి గుండం జాతర
-మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
-ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహా రావు

సదాశివపేట, నవంబర్ 24 ప్రభాతవార్త: నేటి నుండి గుండం జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సదాశివపేట పట్టణంలోని మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి ఆలయం గుండం జాతర ఉత్సవాలను సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజులపాటు జరుగనున్నాయని, జాతర ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులై ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహారావు పిలుపునిచ్చారు. సోమవారం మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి వార్ల లఘున్యాసక పూర్వక రుద్రాభిషేకం, రాత్రి 11 గంటలకు కులకర్ణి నరసింహారావు గృహం నుండి శ్రీవార్ల పల్లకి సేవ ఊరేగింపు ఆలయం వరకు మొదలవుతుందని, పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ, 9 గంటల నుండి తెల్లవార్లు సదాశివపేట భజన భక్త బృందం వారిచే కార్యక్రమం ఉంటుందని వివరించారు. మంగళవారం శ్రీవార్లకు లఘున్యాసక రుద్రాభిషేకం, బిల్వార్చన సాయంత్రం 5 గంటలకు శ్రీశ్రీశ్రీ బాల మారతాండా మహారాజ్ చైనాయాజి సమక్షంలో శ్రీశ్రీశ్రీ వైకుంఠ దత్తు మహారాజు బీదర్ వాస్తవ్యులచే హరికథ కాలక్షేపం తెల్లవార్లు వివిధ భజన కళాకారులచే భజన ఉటుందని, బుధవారం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, సాయంత్రం అగ్నిగుండం, గోపాల కళా హారతులు తదుపరి శ్రీవారి పల్లకి ఊరేగింపు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమారాధన 25న జీర్లపల్లి వెంకన్న మహా ప్రసాద వితరణ మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, ధార్మిక కార్యక్రమంలో చుట్టూ మండలాల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని కులకర్ణి నరసింహారావు ఒక ప్రకటనలో కోరారు.

భక్తులకు దర్శనమిస్తున్న స్వామి వారు

మల్లన్న దర్శనానికి తరలివచ్చిన భక్త జనం

స్వామి వారిని దర్శించుకుంటున్న జైలుశాఖ ఐజి

కొమురవెల్లి,నవంబరు 24, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి ఆదివారం భక్తులు భారీ తరలివచ్చారు. కార్తీక మాసం స్వామివారి దర్శించుకోవడానికి తెల్లవారుజామున కోనేరులో స్నానం అచరించి స్వామికి మొక్కులు చెల్లించుకోవడానికి కేశఖండనం, పట్నాలు వేసి బోనాలు సమర్పించి అభిషేకం, కళ్యాణం చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాలు, పట్నాలు వేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో బాలాజీ, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్ తదితగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న జైలుశాఖ ఐజి

రాష్ట్ర జైలుశాఖ ఐజి మురళిబాబు ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెట్రోరైల్‌ను ఇస్నాపూర్ వరకు పొడిగించాలి

పటాన్‌చెరు,నవంబర్ 24,ప్రభాతవార్త: మెట్రోరైల్ ను మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు విస్తరణ కై పటాన్ చేరు,మెట్రోరైల్ ను మియాపూర్ నుండి పటాన్ చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు విస్తరించాలని మెట్రోరైల్ సాధన సమితి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కే. సత్యనారాయణ మరియు సభ్యుల అధ్వర్యంలో కేంద్రబొగ్గగనుల శాఖా మంత్రివర్యులు కిషన్ రెడ్డి , మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు వినతిపత్రం అందజేశారు . గత ప్రభుత్వం ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు ను విస్తరించాలని ప్రతిపాదించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీ.వో లో పటాన్ చెరు వరకు మాత్రమే ప్రతిపాదించిందని , సంగారెడ్డి జిల్లాకు లాభం జరగాలంటే పారిశ్రామిక వాడ ఇస్నాపూర్ పూర్ వరకు మెట్రో ను పొడగించాల్సిందే అని మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేవిధంగా చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి వర్యులను కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘురందన్ రావు ని కోరడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించినట్టు మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు రుద్రారం శంకర్ , సీనియర్ జర్నలిస్టు అబ్దుల్ బాసిత్, ఈర్ల రాజు ముదిరాజ్, మెట్టు శ్రీధర్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి ప్రకటనలో తెలపారు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన ఉపాధ్యాయుడికి ప్రశంపాపత్రం అందచేస్తున ఎమ్మెల్యే చింత ప్రభాకర్

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఉపాధ్యాయుడి ఎంపిక

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 24, ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ర్యాలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు యు వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో జరిగిన ప్రదర్శనలో వినయ్‌కుమార్ ఈ నెల 21, 22, 23వ తేదీలలో ఉపాధ్యాయుల విభాగానికి చెందిన ప్రదర్శనలో గణిత నమూనాలను ఉపాధ్యాయులు వినయ్‌కుమార్ ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకునేలా వివరించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నలిచి రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన ఉపాధ్యాయులు వినయ్‌కుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ సుజాత, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినిందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బెజ్జంకి, నవంబరు 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తాడూరి వెంకట్‌రెడ్డి, వీరాపూర్ గ్రామానికి చెందిన మాంకాళి సంపత్ ఇటీవల మృతి చెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాకాల మహిపాల్‌రెడ్డి, కనగండ్ల తిరుపతి, లింగాల లక్ష్మణ్, ముక్కిస తిరుపతిరెడ్డి, రేవోజు రాజయ్య తదితరులు ఉన్నారు.

మత్స్యకారులకు చిక్కిన భారీ కొండచిలువ

హుస్నాబాద్‌టౌన్,నవంబరు24,ప్రభాతవార్త

పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో ఆదివారం రోజున మత్స్యకారులు చేపలు పడుతుండగా చేపల కోసం వేసిన వలలో భారీ కొండ చిలువ చిక్కింది. చేపలను భయటకు తీసే క్రమంలో వలను పైకి లేపిన మత్స్యకారులు భయాందోళనకు గురయ్యారు. వలలో ఉన్న కొండ చిలువను కట్టపైకి కొండచిలువను తీసుకొచ్చిన మత్స్యకారులు స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిచగా అక్కడకు చేరుకున్న ఫారెస్ట్ అధికారి మహమ్మద్ అమీద్ బృధం కొండ చిలువను బందించారు. ఈ కొండ చిలువను దగ్గరలోని అడవుల్లో ఒదుతామని వివరించారు.

యువతిని పరామర్శించిన నగేష్ శెట్కార్

సిర్గాపూర్, నవంబరు 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని వాసర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హన్మంత్‌రావు కుమార్తెపై గుర్తు తెలియని వ్యక్తి పెట్రోల్ పోసి నిప్పటించగా తీవ్ర గాయాలకు గురైన యువతి హైద్రాబాద్‌లోని వెల్‌నెస్ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటోంది. యువత ఆసుపత్రిలో చికిత్స అందుకుంటు న్నట్లు తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్ ఆదివారం ఆసుపత్రికి చేరుకుని యువతిని పరామర్శించి మెరుగైన చికిత్స అందచేయాలని డాక్టర్‌లకు నగేష్ శెట్కార్ సూచించారు. నగేష్ శెట్కార్ వెంట శివాజీ పాటిల్, ధనజీ పాటిల్, జగదీష్, దివాకర్, సంజీవ్, బాబురావు, జైవంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో వాసర్ యువతిని పరామర్శిస్తున్న మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్

వాసర్‌ను సందర్శించిన అడిషనల్ ఎస్పీ

మండలంలోని వాసర్ గ్రామానికి చెందిన స్నేహలతపై గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం పెట్రోల్ పోసి నిప్పంటించిన సంఘటను పురస్కరించుకుని ఆదివారం అడిషపదపనల్ ఎస్పీ సంజీవరావు నారాయణఖేడ్ డిఎస్‌పి వెంకట్‌రెడ్డితో కలిసి స్నేహలత ఇంటిని పరిశీలించారు. సంఘటన విషయమై ఇంటి వారితో వివరాలు సేకరించి గ్రామంలోని పులువరితో పోలీసు అధికారులు చర్చించి తగు వివరాలు సేకరించారు. క్లూస్ టీం, సీసీ కెమెరాల ద్వార సమాచారాన్ని సేకరించారు. కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ వెంకట్‌రెడ్డిలు ఉన్నారు.

వాసర్‌లో యువతిని ఇంటిని పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ

ప్రజాసంకల్ప దీక్షను విజయవంతం చేద్దాం
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్

కొమురవెల్లి, నవంబరు 24, ప్రభాతవార్త : చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 30 జరిగే ప్రజాసంకల్ప దీక్షకు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రజాప్రతినిధులు చేర్యాల డివిజన్ సాధన పోరాటాన్ని పూర్తిగా నీరుగార్చరని మండిపడ్డారు. డివిజన్ సాధన కోసం జెఎసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎనాడు సంఘీభావం తెలపలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సాధ్యమైతుందన్నారు. దీక్షలో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సనాది భాస్కర్, లింగంపల్లి శ్రీనివాస్, చెరుకు రమణారెడ్డి, లింగంపల్లి కనకరాజు, మల్లం బాలయ్య, సార్లలింగం,ర్యాకం ప్రభాకర్, జంగని రవి, మేడికుంట శ్రీనివాస్, గణేష్, పరుశరాములు, ఏర్పుల రాజు,ఉప్పల వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య నిర్వీర్యం : తపస్ రాష్ట్ర కార్యదర్శి సురేష్

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేస్తుందని..ప్రభుత్వ చర్యలతో ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాల వైపుపోయే విధంగా ఉన్నాయని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర కార్యదర్శి నవాత్ సురేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విఏఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను ప్రభుత్వం గత నెల రోజులుగా సర్వే పేరుతో పాఠశాలకు దూరం చేసిందని..దీంతో విద్యార్థుల అభ్యసనపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు లేకున్నా కొంత మంది అధికారులు డాటా ఎంట్రీ విధులు సైతంన ఉపాధ్యాయులే నిర్వహించాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ గణాంకశాఖ నిర్వహించాల్సిన విధులు ఉపాధ్యాయులపై రుద్దడం సరికాదన్నారు. ప్రభుత్వ పా

పంచవటి క్షేత్రంలో భక్తుల సందడి

మంజీరా నది, పంచవటి క్షేత్రాలలో కార్తీక దీపాలు

మంజీరా నది వద్ద కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

న్యాల్‌కల్, నవంబరు 24, ప్రభాతవార్త: కార్తీక మాసం ఆఖరి ఆదివారాన్ని పురష్కరించుకుని మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలోని పంచవటి క్షేత్రం (గంగామాత, సర్వస్వతి దేవి, ద్వాదశజ్యోతిర్లింగాలు, వెంకటేశ్వర, సాయిబాబ, సూర్యభగవానుడు), మంజీర నది తీరం భక్తులతో సందడిగా మారింది. కార్తీక మాసంలో నది స్నానాలు ఆచరిస్తే శుభం కులుగుతందని పురాణాలు ఘోషిస్తుండటంతో రాఘవాపూర్ గ్రామ శివారులో ప్రవహిస్తున్న మంజీరా నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి కార్తీక దీపాలు వెలిగించి నదిలో వదిలారు. పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు పంచవటి క్షేత్రాల్లో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లాపాపలతో చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు.

బల్కంచెల్క తండాలో బోనాల ఊరేగింపు

నిజాంపేట్, నవంబరు 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని బల్కం చెల్క తండాలో కొనసాగుతున్న విశ్వపాలిని జ్వాలా ముఖి భవాని మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయవార్షికోత్సవ ఉత్సవాలు గత మూడు రోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తండాలోని మహిళలు నిండు కలశాలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కుంకు మార్చన పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. మూడు రోజుల పాటు ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు ఆలయ ధర్మకర్త, రవాణా శాఖ డిప్యూ టీ కమీషనర్ మూడ్ కిషన్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగాయి. ఉత్సవాలను తిలకించేందుకు తండా వాసులతో పాటు పరిసర తండాల నుంచి గిరిజనులు పెద్దసంఖ్యలో చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రవీందర్‌ను పరామర్శిస్తున్న జిఎంఆర్ చైర్మన్

-50వేల ఆర్థిక సహాయం ప్రకటన



నాగధర్ వాసిని పరామర్శిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చెందర్

నిజాంపేట్, నవంబరు 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగధర్ గ్రామానికి చెందిన చింతకింది రవందర్ ఆనారోగ్యం (ఇన్‌ఫెక్షన్) కారణంగా ఒక కాలు తీసివేసినట్లు తెలుసుకున్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చెందర్ ఆదివారం రవీందర్ నివాసానికి చేరుకుని పరామర్శించారు. రవీందర్‌కు 50వేల రూపాయల ఆర్థిక సహాయం చేసేందుకు మచ్చేందర్ ముందుకు వచ్చారు. మచ్చెందర్ వెంట తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు అంజయ్య, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు, నవ్లిమెట్ మాజీ సర్పంచ్ సత్యపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, రుద్రార్ మాజీ సర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్కే గంగారం ముదిరాజ్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్, జిఎంఆర్ సంస్థ ప్రతినిధి గుజ్జపు శ్రీనివాస్, నాయకులు రవీందర్, అశోక్, పాలబోయిన రాములు పాల్గొన్నారు.

నేడు రుక్మిణి పాండురంగడి కళ్యాణం

ఉత్సవాలకు ముస్తాబైన రుక్మిణి సమేత పండురంగ స్వావి

సిర్గాపూర్, నవంబరు 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని అంతర్గాంలో శ్రీ గజేంద్ర ఆశ్రమంలో ఈ నెల 25న శ్రీ గురు హబాపాకరణ్ గజేంద్ర భారతిమహారాజ్ ఆధ్వర్యంలో రుక్మిణి పాండురంగ కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం11.21 గంటలకు రుక్మిణి పాండురంగ కళ్యాణోత్సవం ప్రతి సంవత్సరం లాగే ఈ మారు సైతం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. రుక్మిణి పాండురంగ కళ్యాణోత్సవం ప్రతి సంవత్సరం వేరే వేరు భక్తులు నిర్వహిస్తూ రావడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ మారు పాండురంగ స్వామి తరపున పోల్కం నరసింహులు, నరసవ్వ దంపతులు, శ్రీ రుక్మిణి మాత తరపున ఈగె మొగులయ్య, లక్ష్మి దంపతులు వియ్యంకులుగా వ్యవహరించనున్నారు. కళ్యాణోత్సవాన్ని తిలికించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవాలని ఉత్సవ కమిటి బాధ్యులు సూచించారు.

నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ సంబరాలు

ఎంపి శెట్కార్ నివాసం వద్ద సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలు

నారాయణఖేడ్ టౌన్, నవంబరు24, ప్రభాతవార్త: పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌అభ్యర్థులువిజయం సాధించడంతో ఆదివారం పట్టణం లోని ఎంపి సురేశ్‌కుమార్‌శెట్కార్ నివాసం వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహీర్ అలీ ఆధ్వర్యంలో నాయకులు పటాకులు కాలుస్తూ మిఠాయిలు తిని పించుకుంటూ ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహిర్ అలీ మాట్లాడుతూ నాందేడ్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జిగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ చేసిన ప్రచాం తో ఎంపి అభ్యర్థి బలవంత్ రవీందర్ చవాన్ విజయం సాధించారని, వాయనడాలో ప్రియాంక గాంధీ భారీ మెజార్టీతో తొలిమారు పార్లమెంట్ తలుపుతు తట్టనున్నారని ఆనందంవ్యక్తం చేశారు. కార్య క్రమంలో నాగల్‌గిద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, మాజీ జడ్పీటిసి సభ్యులు చందర్ నాయక్, నాయకులు నారాయణరెడ్డి, జ్ఞాన్‌రెడ్డి, బక్షిరాం నాయక్, వైజనాథ్ పాటిల్, హవప్ప, రాజు కేశ్వర్ పాల్గొన్నారు.

మహిళా కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త: మెదక్ జిల్లా కబడ్డి అసోసి యేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 4వ తారీఖున సీనియర్ మహిళా కబడ్డీ క్రీడాకారుల జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి రమేష్‌లు సంయుక్త ప్రకటనలో తెలిపారు. 4న మెదక్ మండలం మాచారంలో కల్పవన్ వెంచర్‌లో క్రీడాకారులఎంపికకొనసాగుతుందన్నారు. పూర్తివివరాలకు 9010735121 లను సంప్రదించాలన్నారు.

ఆర్టీసి బస్టాండ్‌లో కి'లేడీ'..

-బంగారు ఆభరణం దొంగిలించిన మహిళను పోలీసులకు అప్పగింత

మహిళను ఫోన్ చేసి పోలీసులకు అప్పగిస్తున్న కండక్టర్, డ్రైవర్‌లు

వికారాబాద్ రూరల్, నవంబరు 24, ప్రభాతవార్త: బస్టాండ్‌లో బస్సులు సమయానికి రాలేవన్న తొందరకొందరిది. త్వరగా గమ్యా నికి చేరుకోవాలనే తాపత్రయం మరికొందరిది. ఇలా ఎవరి తొందరలో వారు ఉంటే..ఓ కిలేడి మాత్రం అలాంటి తొందరపాటు ఉన్న మహిళ లనే టార్గెట్‌చేస్తూ నగలు దోచేస్తది. ఈ సంఘటన వికారాబాద్ బస్టాండ్‌లో ఆదివారంచోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ఆదివారం ఉదయం వికారాబాద్-సదాశివపేట్ వెళ్ళే బస్సులోకి ఆదరా బాదరగా వచ్చి ఓ మహిళ ఎక్కింది. పట్టణంలోని ఎంఆర్‌పీ చౌరస్తా వద్దకు రాగానే ఆదరాబాదరగాబస్సు దిగిపోయింది. అంతలోనే ఓమహిళ ప్రయాణి కురాలు మెడలో ఉన్న బంగారు ఆభరణం పోయిందంటూ లబో దిబోమని అరవసాగింది. ఈవిషయాన్ని గమనించిన కండక్టర్ రవి కుమార్ బస్సు ఆపమని డ్రైవర్ అరుణ్ కుమార్‌కు చెప్పడంతో ఎంఆర్‌పీ చౌరస్తాలో బస్సు నిలిపివేశారు. బంగారు ఆభరణం దొంగిలించి వెళ్తున్న మహిళను కండక్టర్, డ్రైవర్‌లు గుర్తుపట్టి సదరు మహిళను నిలువరించారు. వెంటనే బాధిత మహిళ దొంగిలించిన ఆభరణాన్ని గుర్తుపట్టి సదరు మహిళకు చివాట్లు పెట్టింది. దొంగతనం చేసిన మహిళపై డయల్ 100 కు పోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ లు తెలిపారు. ఈ విషయమై ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ కండక్టర్ రవికుమార్, డ్రైవర్ అరుణ్‌కుమార్ లను అభినంధించారు.

కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజ వరకు కొంటాం..

-దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు
-పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,
డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి

కుల్కచర్ల, నవంబరు 24, ప్రభాతవార్త ః ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొంటామని, దళారుల చేతుల్లో మోసపోవద్దని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీమ్ రెడ్డి అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గిట్టుబాటు ధర కల్పించిందని సన్న వడ్లకు అదనంగా క్వింటాలుకు 500రూపాయలు బోనస్‌గా అందిస్తుందని వారు తెలి పారు. దళారుల ం నమ్మి మోసపోవద్దని వారు అధిక కమిషన్ వసూలు చేసి రైతులకు మోసం చేస్తారని, రైతులు ఈ విషయాన్నీ గమనించి ప్రభుత్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధర పొందాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గోపాల్‌నాయక్, మాజీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, మాజీఎంపిటిసిచెలిమిళ్ళ ఆనందం, మాజీ సర్పంచ్ చిన్నయ్య, ఉపసర్పంచ్ కుమ్మరి వెంకటయ్య, ఉమా శంకర్ స్థానిక మాజీఎంపీటీసీ సత్యనారాయణ, భూపాల్ పాల్గొన్నారు.

కార్తీకంలో ఘనంగా భక్తుల శివాభిషేకం

ఘట్‌కేసర్, నవంబరు24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదూబాద్‌లోని శ్రీభవాని సమేత శ్రీరామలింగేశ్వరస్వామికి భక్తులు భక్తి, శ్రద్ధలతో అభిషేకం చేశారు. కార్తీక మాసంలో చివరి ఆదివారం సందర్భ ంగా శివలింగానికి పలువురు భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంజరిబస్తీలోని శ్రీరామలింగేశ్వం స్వావి ంకి నిత్ యం భక్తులు విశేష పూజలు చేస్తున్నారు. అర్చకులు బ్రహ్మశ్రీ కుమా రశర్మ ఆధ్వర్ యంలో స్వామికి రుద్రాభిషేకం చేసి పంచామృతంతో అభిషేకం చేశారు. పాలు, పెరుగు, తెనె,నెయ్యి,విబూతి, పసుపు,కుంకుమ ,పూలు, బిల్వదళాలతో అభిషేకించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదా లు పంపిణీ చేశారు. శివలింగానికి అభిషేకం చేయడం ద్వారా పాపాలు నశించి పుణ్యఫలితం కల్గుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సామల భవాని అమర్, సామల నవీన్, బాలమణి, పొత్కని మల్లికార్జున్‌రాజు, రాకేశ్, సామల వెంకటేశ్, సరిత, కందారి నర్సింహ్మ, రోహిణి, సౌజన్య, శ్రీనివాస్, సారికా, సాయిప్రసన్న, రూప పాల్గొన్నారు.

మహారాష్ట్రలో బిజెపి గెలుపుతో హర్షాతిరేకాలు

ఘట్‌కేసర్, నవంబరు 24, ప్రభాతవార్త: కాంగ్రెస్ విభజిత కుట్ర రాజకీయాలకు మహరాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. చౌదరిగూడ విజయపురికాలనీ చౌరస్తాలో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి నినాదాలు చేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించడం, ఉపఎన్నికల్లో బిజెపి గెలుపొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ కుట్రలతో ప్రజల మధ్య విభజన రాజక ీయాల ద్వారా లబ్ది పొందాలని చూసినప్పటికి దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు మోడీ నాయకత్వంలోనే దేశం సురక్షితంగా ఉంటుందని నమ్మి ఎన్నికల్లో పట్టం కడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నిరుడి రామరావు, నాయకులు గొంగళ్ల బాలేశ్, బసవ రాజుగౌడ్, సురేశ్‌నాయక్, రావుల శ్రీకాంత్, జగదీష్‌గౌడ్, సత్యనారాయణ, మహేశ్, వెంకటేశ్, కరుణాకర్, బిక్షపతిగౌడ్, స్నేహ మహేశ్, యాదగిరి, శివకుమార్, అజయ్‌యాదవ్ పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో వీధిదీపాల ఏర్పాటు

ఘట్‌కేసర్, నవంబర్ 24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ వీధిదీపాలకు మరమ్మత్తు పనులు చేయించారు. గత కొంతకాలంగా పలు గ్రామాల్లో లైట్లు వెలగక చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకుల ద్వారా తెలియజేశారని తెలిపారు. విలీన గ్రామాలు ఘణాపూర్, లింగాపూర్, అవుషాపూర్, అంకుశాపూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ తన సొంత ఖర్చులతో 54 విద్యుత్‌లైట్లు వేయించి ప్రజల సమస్యను తీర్చారు. మరో కొన్ని చోట్ల కూడా లైట్లు వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు నానవత్ రూప్‌సింగ్‌నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, బత్తుల కృష్ణగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కవాడి మాధవరెడ్డి, వామన్‌రెడ్డి, సల్మాన్‌ఖాన్ తదితరులు.

ఈ సేవ కేంద్రం ను ప్రారంబించిన జూనియర్ సివిల్ జడ్జ్ సిరి సౌజన్య

నర్సాపూర్ నవంబర్ 24. ప్రభాతవార్త. నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఆదివారం ఈ సేవ కేంద్రంను నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ సిరి సౌజన్య రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిచడం జరిగింది. అనంతరం నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి సిరి సౌజన్య, మాట్లాడుతూఈ సేవ కేంద్రాల ద్వారా సత్వరంగా కక్షిదారులు, న్యాయవాదులు కోర్టు వెలువర్చిన తీర్పుల ధ్రువీకరణ పత్రాలను, జమానత్ పత్రాలను (షూరిటీలను) కృత్రిమ మేధస్సు ద్వారా పొందవచ్చని అన్నారు, అదేవిధంగా కక్షిదారులు పలు రకాల సేవలను ఈ సేవ కేంద్రాల ద్వారా పొందవచ్చు అన్నారు. అంతేగాక చిన్న నేరాలకు సంబంధించిన ఫైన్ చెల్లింపులను ఆన్లైన్లో కట్టుటకు వీలు కల్పించడం. కక్షిదారులకు ఎన్నో రకాల సేవలనుఅందించేందుకుగాను ఈ సేవ కేంద్రం యొక్క ప్రధాన ఉద్దేశమని న్యాయమూర్తి సిరి సౌజన్య అన్నారు. ఈ మేరకు ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది పి. సుధాకర్, బారో అసోసియేషన్ అధ్యక్షులు డి. శ్రీధర్ రెడ్డి, నర్సాపూర్‌జూనియర్ సివిల్ డెడ్ కోర్టు సూపరిండెంట్ పద్మావతి, న్యాయవాదులు వి. ప్రభు, సాయిరాం, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు. ప్రత ఒక్కరు వయో వృద్ధులను గౌరవించాలని

హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి

నర్సాపూర్ నవంబర్ 24. ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు పెద్దలైన వయోవృద్ధులను గౌరవించాలని హెరిటేజ్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలంగాణ స్త్రీ సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ శోభ పేరిందేవి అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ నిత్య జీవన యోగ సాధన సమితి వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎం పవర్ మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో హెరిటేజ్ ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో గురుకుల పాఠశాల ఎన్సిసి విద్యార్థులతో ర్యాలీ తీశారు మూడు తరాల వారు అందరూ కలిసిమెలిసి ఉండాలంటూ గ్రామంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద జైపాల్, మాణిక్యం గౌడ్ ,యోగా గురుజీలు సురేందర్ గౌడ్ , చంద్రశేఖర్ గుప్తా, బిక్షపతి రెడ్డి ,రమణ రావు, కొండా రాములు తదితరులు ఉన్నారు.

డాక్టరేట్ అందుకున్న దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తికి ఘన సన్మానం

సదాశివపేట, నవంబర్ 24 ప్రభాతవార్త: దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తి ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సదాశివపేట పట్టణంలో ఆదివారం శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానంలో పట్టణ ప్రజలు, వారి భక్తులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దైవజ్ఞ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్య, వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను ఈ గౌరవ డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. ఈసన్మాన కార్యక్రమంలో సత్సంగ సభ్యులు, ఇతర భక్తులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

నంగునూర్, నవంబరు 24, ప్రభాతవార్త : ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ జరపడం రాజ్యాంగ విరుద్ధమని మాల మహానాడు జిల్లా కన్వీనర్ అల్లిబిల్లి నర్సింగరావు అన్నారు. నంగునూర్‌లో ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో ఆగస్టు 1న వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు విషయంలో మాలలపై జరుగుతున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలన్నారు. డిసెంబరు 1న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనకు ఇంటికి ఒకరు చొప్పున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు దాసరి రమేష్, రాగుల కృష్ణ, బడే రాజయ్య, రాగుల ఎల్లదాసు, పులి రవి, మహేందర్, బడే సాంబయ్య, రాగుల అశోక్, నరేష్, ప్రమోద్, కల్లాటి రమేష్, కిషోర్, బోడ నాగరాజు,రమేష్, దాసరి పెంటయ్య, సాయిశ్యామ్, బడే నరేష్, నీల చందు, ఎడ్ల అఖిల్, వినయ్,సంతు పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి అండగా నిలిచిన చక్రధర్‌గౌడ్

నంగునూర్, నవంబరు 24, ప్రభాతవార్త : నంగునూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నెల్లుట్ల జనార్ధన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్‌గౌడ్ అండగా నిలిచారు. జనార్ధన్ గుండెపోటుతో వారం కిందట మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షులు గోనెపల్లి శివప్రసాద్‌గౌడ్ చక్రధర్‌గౌడ్‌కు తెలిపారు. దీంతో ఆయన స్పందించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

–ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ సత్తయ్య

హుస్నాబాద్‌రూరల్ ,నవంబరు24 ,ప్రభాతవార్త

ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాలల సింహ గర్జన సభను హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మాలలు,మాల ఉపకులాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ గుడుమల్ల సత్తయ్య,బోజు రవిందర్‌లు అన్నారు. ఆదివారం రోజున పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో ఇందుకు సంబందించిన వాల్ పోస్టర్‌ను ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం లీగల్ సేల్ అడ్వైజర్ సావుల రాజమౌళి,కన్వీనర్ సావుల శ్రీనివాస్,నాయకులు బాలయ్య,ం ేమేష్,కొమురయ్య,కనుకయ్య, రవిందర్, సంజీవ రావుతో పాటు తదితరులు ఉన్నారు.

చౌటకూరు జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటకూరు, నవంబరు 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరు జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలలో 2009-10లో 10వ తరగతిలో విద్యను ఆర్జించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఉత్సాహ భరితంగా జరుపుకున్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కలిసి మెలిసి చదువుకున్న విద్యార్థులు ఎక్కడెక్కడో వ్యాపారాలు, ఉద్యోగాలు, వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం అందరు కలిసి ఒక చోట చేరుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా రోజును గడిపారు. నాడు విద్యాబుద్ధలు, పాఠాలు నేర్పించిన ఉపాధ్యా యులను కార్యక్రమానికి ఆహ్వానించి శాలువా, పూలమాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. గురువులతో కలిసి విద్యార్థులు ఆటపాటలతో రోజును సందడిగా గడిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తి, సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్‌ది కీలక పాత్ర

సైఫాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త: దేశభక్తి, సామాజిక సేవ, ఉన్నత మైన విలువలను పెంపొందించడంలో ఎన్‌సిసితోపాటు ఎన్ఎస్ఎస్ దేశంలో కీలక పాత్ర పోషిస్తున్నదని నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.వి.రాజ శేఖర్ చెప్పారు. ఆదివారం నిజాం కళాశాలలో జరిగిన ఎన్‌సిసి డే సందర్భంగా ఆయన ప్రసంగించారు.

ఏడుపాయల్లో భక్తుల సందడి

పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వేకువజామున వేద పండితులు వనదుర్గామాతకు అభిషేకాలు నిర్వహించి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కులో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్ర మలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశే ఖర్, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది తగు బందోబస్తును నిర్వహించారు.

ఐక్యమత్యానికి స్నేహాభావానికి క్రీడలు దోహదం

ఇబ్రహీంపట్నం, నవంబరు 24, ప్రభాతవార్త : క్రీడలతో యువత మధ్య ఐక్యమత్యానికి స్నేహాభావానికి దోహదం చేస్తాయని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. ఆదివారం మంచాల మండలం, ఆరుట్ల గ్రామంలో జరిగిన ఏపీఎల్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన ఆరుట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, మంచాల సీఐ మధు లతో కలిసి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు చెడు వ్యాసనాల బారిన పడకుండా సన్మార్గంలో వెళ్లి గ్రామానికి మంచిపేరుతీసు కురావాలని సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టడానికి యువకులు నడుం బిగించి తమతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, మార బుగ్గరాములు, ఆర్ల శ్రీనివాస్, కంబాలపల్లి భాస్కర

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కేశంపేట నవంబర్ 24 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని తొమ్మిదిరెకుల గ్రామములో గత వారం రోజుల క్రితం జతవత్ లచ్చి అనారోగ్యంతో మృతి చెందింది. మృతి చెందిన లచ్చిది నిరుపేద కుటుంబం కావడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి అధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 6000 వేల రూపాయల నగదు, 25 కే్జ బియ్యం, 5 కే్జ మంచి నూనె ను మృతురాలి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, సి. వెంకట్ రెడ్డి, నరసింహ్మ రెడ్డి, లాలమెని చంద్రయ్య ముదిరాజ్, గుత్తి చంద్రయ్య, గుత్తి శేఖర్, నిరంజన్,శ్రీనివాస్ రెడ్డి,బాషమెని శేఖర్,సుబన్ రెడ్డి, ఉడ్తవత్ హంజనా యక్ ,రవినాయక్, సేవ్య నాయక్,మల్లయ్య,నరేష్, జాన్య నాయక్, గోర్యనాయక్,అంజినాయక్,లక్ష్మన్,దీప్ల, పంతు,సక్రు, మెహన్, దశురునాయక్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మతులు

హర్షం వ్యక్తం హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

కేశంపేట నవంబర్ 24 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి నుండి బాలానగర్ మండలం చిన్నరేవల్లి వైపు వెళ్లే రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతల మయమై కోతకు గురైంది అటు వెళ్తున్న ప్రయాణాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని తెలుసుకున్న కొండారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు త్రిప్పి శెట్టి సుదర్శన్ తన సొంత ఖర్చులతో ఆదివారం తాత్కాలికంగా రోడ్డు మారమ్మత్తులు చేపట్టారు.తాత్కాలిక రోడ్డు మారమ్మత్తులను చేపట్టి రాకపోకలు యధావిధిగా కొనసాగించారు. దీంతో ఈ రోడ్డు పై అనునిత్యం రాకపోకలు సజావుగా సాగడానికి సహకరించి, మరమ్మత్తులు చేపట్టిన గ్రామ అధ్యక్షులు సుదర్శన్ ఉదారత స్వభావం పట్ల ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కోతకు గురైన రహదారిని మరమ్మతు పనులు పూర్తి చేయడంతో ఇరు గ్రామాల ప్రజలు,రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య

కేశంపేట నవంబర్ 24 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని కోనయపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త చుక్క వెంకటేష్ గౌడ్ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందాడు. బిజెపి కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మృతుడు వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి బిజెపి అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చి అంత్యక్రియలకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కేశంపేట మండల అధ్యక్షుడు రోల్లు రఘురాం గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోప్పరి నరసింహ ముదిరాజ్, కేశంపేట మండలం సభ్యత్వ నమోదు కన్వీనర్ కుమ్మరి మహేష్, కేశంపేట మండల ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహ, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ మణికంత, మండల కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు రంగు అంజయ్య సొప్పరి వెంకటేశ్ , నాగేష్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

తహసిల్దార్ ఆజాం అలీ

కేశంపేట నవంబర్ 24 ప్రభాతవార్త 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కేశంపేట తహసీల్దార్ ఆజం అలీ తెలిపారు. మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఆదివారం ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ఈ నెల 28వ తేదీ వరకు అవకాశం ఉందని మండల పరిధిలోని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని దరఖాస్తు చేసుకోవడంలో మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మీ దగ్గరలోని బిఎల్ఓ, ఏ ఈ ఆర్ ఓ, వీఆర్వో, డీఈఓ లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

కేశంపేట నవంబర్ 24 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి వేళలో విష సర్పాలు ఇళ్లలోనికి వస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆరవ వార్డులో గత రెండు నెలల నుండి గ్రామ కా ర్యదర్శికి, మండల అధికారులకు చెప్పిన స్పందించడం లేదని ఇప్పటికై నా అధికారులు స్పందించి గ్రామంలోని 6 వ వార్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు తెలిపారు . ప్రజలు ఇబ్బం దులు పడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని గ్రామస్తులు అన్నారు. వీధులలో ప్రమాదాలు జరగకముందే అన్ని వార్డులలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు తెలిపారు.

వాసవీ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ఇఎఫ్ఎక్స్..2024

హైదరాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త: వాసవి ఇంజనీరింగ్‌కాలేజ్‌లో ఎఎస్ఎంఈ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా(ఎఎఫ్) ఆధ్వర్యంలో ఇఎఫ్ఎక్స్.. 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతదేశం నలు మూలల నుంచి సుమారు 300 మందికి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ యొక్క ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విధ్యార్థులకు సాంకేతిక సవాళ్లను సాఫ్ట్ స్కిల్స్, ఆలోచనల అభివృద్ధి కోసం అవకాశాలతో కలిపి నిర్వహించబడుతుంది. ఈ పోటీల్లో రూ.1.25 లక్షల నగదు బహుమతి ప్రధానం చేశారు. ఉత్తమ ప్రతిభకనబర్చిన వివిద కళాశాలకు చెందిన పలు వురు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మొహ మ్మద్ షమి పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఫ్రాడ్ అవేర్‌నెస్ వీక్ వేడుక

ఇంటర్నేషనల్ ఫ్రాడ్ అవేర్‌నెస్ వీక్ వేడుక కలికట్టుగా ఇన్సూరెన్స్ మోసంపై పోరాటమని ఐఎల్ఎం అండ్ అడ్మినిస్ట్రేషన్ బజాజ్ అలియం జ్ జనరల్ ఇన్సూరెన్స్ హెచ్ఆర్ చీఫ్ విక్రమ్‌జీత్‌సింగ్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఫ్రాడ్ అవేర్‌నెస్ వీక్ ప్రారంభం అవుతున్న ఈ సమయంలో తీవ్రమైన సమస్య అయిన ఇన్సూరెన్స్ మోసంతో పాటు దాని ఎదుర్కొవడానికి అవసరమైన సామూహిక ప్రయత్నాలుగురించి ఆలోచించడానికి ఇది సరైన సమయమన్నారు.

ట్రాన్స్ఫార్మర్ల దొంగతనం.. నలుగురి రిమాండ్

వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ పురుషోత్తంరెడ్డి

రాయపోల్ నవంబర్ 24ప్రభాతవార్త ట్రాన్స్ఫార్మర్ దొంగతనం కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గజ్వేల్ ఏసీపీ పరుషోత్తంరెడ్డి తెలిపారు.రాయపోల్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.అదివారం ఉదయం రాయపోల్ పోలీసులు పోట్రోలింగ్ నిర్వహిస్తుండగా రాయపోల్ మండల పరిధిలోని రామారం గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు కారులో అనుమానాస్పదంగా కనిపించారు.వారి కారును పరిశీలించి చూడగా వారి కారులో పానలు,గడ్డపారఉండటంతో రాయపోల్ పోలీసు స్టేషన్ కు తరలించి వారిని విచరించగా గతలో చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు తెలిపారు. గతంలో వారు చేసిన నేరాలు బేగంపేట పోలీసుస్టేషన్‌లో రెండు నేరాలు, గజ్వేల్ పోలీసు స్టేషన్‌లో రెండు నేరాలు, రాయపోల్ పోలీసుస్టేషన్‌లో మూడు నేరాలు,కొమురవెల్లి పోలీసుస్టేషన్‌లో మూడు నేరాలు,జగదేవ్‌పూర్ పోలీసు స్టేషన్‌లో మూడు నేరాలు,దౌల్తాబాద్ పోలీసు స్టేషన్‌లో రెండు నేరాలు, కూకునూర్‌పల్లి పోలీసుస్టేషన్‌లో ఒక నేరము,ములుగు పోలీసుస్టేషన్‌లో ఒక నేరము లను చేసినట్లు తెలిపారు.వీరు వ్యవసాయ పొలాల వద్ద రోడ్డు ప్రక్కన ఉన్న ట్రాన్స్ఫార్మలను పానలతో గడ్డపారలతో ధ్వంసం చేసి ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్,అయిల్‌ను దొంగతనం చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలో వారు చేగుంట మండల పరిధిలోని మైసంపేట గ్రామ శివారులో ఉన్న చైతన్య ఇండస్ట్రీస్ రౌస్‌మిల్‌లో వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ కాయిల్స్‌ను దొంగతం చేసిన కేసులో తేది 03-10-2024 రోజున పట్టుకొని జైలు కు పంపించగా వారు తిరిగి తేది 11-10-2024 తేదిన రిలీజ్ అయ్యారని తెలిపారు.అప్పటి నుండి వివిధ పోలీస్‌స్టేషన్‌లో చేసిన నేరాలను ఒప్పుకుప్పట్లు తెలిపారు.ఇట్టి నేరాల్లో దొంగలించిన అయిల్, కాయిల్స్ ను తూప్రాన్ పట్టణంలోని ఆదేశ్ అనే వ్యక్తికి అమ్ముకున్నటు తెలిపారు.నిందితుల వద్ద నుండి ఒక కారు,నాలుగు మొబైల్స్, గడ్డపార, పానలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితుల వివరాలు జూబెర్‌ఖాన్ (24) హర్యానా,ఫాజర్ (38)రాజాస్థాన్,జాహీద్ (35)రాజా స్థాన్, ఇర్షాద్ (26) హర్యానా కు చెందిన వారిగా తెలిపారు.ఈ కేసులో చాక చక్యంగా వ్యవహరించిన తొగుట సిఐ లతీఫ్,జగదేవ్‌పూర్ ఎస్ఐ, రాయపోల్ ఎస్ఐ రఘుపతి,బేగంపేట ఏఎస్ఐ, కానిస్టేబుల్స్ రమేష్ కుకునూర్‌పల్లి పోలీస్‌స్టేషన్,కనకరాజు,సత్యనారియణ బేగంపేట పోలీస్‌స్టేషన్,సోమయ్య, స్వామి రాయపోల్ పోలీస్ స్టేషన్,శ్రీకాంత్ ఐటి సెల్ లను సిద్దిపేట సిపి అనురాధ గారు అభినందించి రివార్డులను ప్రకటించినట్లు తెలిపారు

ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రిని పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

సర్వే ఎంట్రి నమోదు కీలకమైనది : ఆర్డీవో

చిన్నశంకరంపేట,నవంబర్ 24,ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ సర్వే నమోదు చాలా కీలకమైనదని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. ఆదివారం నాడు చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న కుటుంబసర్వే డాటా ఎంట్రీలను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. డాటా ఎంట్రీలో ఎలాంటి తప్పులకు తావివ్వోద్దని సూచించారు. డాటా ఎంట్రి నమోదులో తప్పులు జరిగితే సహించేది లేదన్నారు. డేటా ఎంట్రి నిర్వహించేటప్పుడు కోడింగ్ విదానం పరిశీలించుకోవాలని సూచించారు. ఎక్కడైన సందేహాలు ఉంటే ఎన్యూమరేటర్లను సంప్రదించాలన్నారు. అనంతరం గవ్వలపల్లిలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖి చేశారు. లారీల కొరత లేకుండా చూడాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయోద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్,ఎంపీడీవో దామెదర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శిలు సంతోష్,యోగేశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్లు లక్ష్మణ్,కర్రె శ్రీనివాస్, అరవింద్‌లు ఉన్నారు.

పైపు లైన్ల కోసం ఇష్టానుసారం రోడ్ల తవ్వకాలు

శాలిపేట వద్ద రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం

చిన్నశంకరంపేట,నవంబరు 24, ప్రభాతవార్త: ప్రభుత్వం కోట్లాది రుపాయలను పెట్టి రహదారులు వేస్తున్నప్పటికి మండలలోని వివిధ గ్రామాల్లో పైప్ లైన్లు వేసుకునేందుకు ఇష్టానుసారంగా రోడ్లను తవ్వుతూ రోడ్ల నాణ్యతను దెబ్బ తీస్తున్నారు. పైపు లైన్ల కోసమో మరే ఇతర కారణాల కోసమైనా తవ్వాలనుకుంటే సంబందిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని పట్టించుకోకుండా రోడ్డుకు అడ్డగోలుగా గుంతలు తవ్వుతున్నారు. దిని కారణంగా రోడ్డు నాణ్యత దెబ్బతింటుంది. వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. రోడ్లను తవ్వి తూతూ మంత్రంగా వాటిపై మట్టిని పోసి వదిలేశారు. మదూర్ నుండి ఖాజాపూర్ వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ఎక్కువగా వాహనాలు వెళ్తుంటాయి. రాత్రి సమయాలలో వాహనదారులకు దగ్గరకు వచ్చే వరకు గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. గజగట్లపల్లి, మదూర్,శాలిపేట, సూరారం,ధర్పల్లి, కొండాపూర్, తండాలలోనికి వేళ్లే గ్రామీణ రోడ్లపై అడుగడుగా గాతులు దర్శనమిస్తున్నాయి. రోడ్లపై జరిపే తవ్వకాలను అరికట్టాలని సబంధిత అధికారులను వాహనదారులు,ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం.... ఆర్ అండ్ శాఖ ఏఈ విజయ సారథి

రోడ్లను ఇష్టారీతిన తవ్వి వదిలేసిన విషయంపై 'వార్తా' ఆర్ అండ్ బి శాఖ ఏఈ విజయ సారథిని వివరణ కోరగా ఇలా ఆర్ అండ్ బి శాఖ అనుమతి లేనిది రోడ్లను తవ్వరాదని, ఇలా తవ్వితే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. తవ్విన రోడ్లను పరిశీలించామని, గ్రామస్తులను ఎవరు తవ్వారని అడిగితే సహకరించడం లేదన్నారు. కనీసం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కూడ తమకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. కార్యదర్శులు ఆర్ అండ్ బి శాఖ అదికారులకు సహకరించి, వారి వివరాలను ఇవ్వాలని ఆయన కోరారు. రోడ్డు మరమ్మత్తుల కోసం ఉన్నత అధికారులకు నివేదిక పంపామని, మంజూరు అయిన వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

చిన్నశంకరంపేట,నవంబరు 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని భాగిర్తిపల్లిలోని సాగర సంఘం విద్యార్థులకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్, నవినలు ఆదివారం స్కూల్ బ్యాగులను పంపిణి చేశారు. మెదక్ జిల్లా సాగర సంఘం కోశాధికారి నాయకులు ద్యాప బాలకిషన్,విశ్వనాథ్,గణేష్, సిద్దిరాములు, గంగాధర్,కిషన్, వెంకటేష్, ఆంజనేయులు పాల్గోన్నారు.

కొత్త బ్యాంకింగ్ అవుట్‌లెట్ ప్రారంభం

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ విమిటెడ్ తెలంగాణలోని వరంగల్ తమ కొత్త బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఆర్థిక సమ్మిళితను పెంపొందించడంతో పాటు తెలంగాణ ప్రజలకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను అందించడంలో బ్యాంక్ ఈ నిబద్ధతకు ఈ విస్తరణ నిదర్శనం.

షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహులు

హర్షం వ్యక్తం చేస్తున్న నందిగామ కాంగ్రెస్ నాయకులు

నందిగామ నవంబర్ 24 ప్రభాతవార్త నందిగామ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత చాకలి నరసింహులు షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల నందిగామ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలోపేతంలో తన వంతు కృషి చేసి మంచి గుర్తింపు పొందారు. వివాదాలకు దూరంగా, సీనియర్ నేతగా ఎదిగిన రైతు బిడ్డ నర్సింలు డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లాఉపాధ్యక్షులు జిల్లెల్ల రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,నందిగామ మాజీ ఎంపీటీసీ లు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, జిల్లెల్ల బాల్ రెడ్డి ,పిట్టల రాములు,వంపు కృష్ణారెడ్డి , కుందారం వెంకట్ రెడ్డి,శివగళ్ళ సుమన్ ,చించోటి కృష్ణ గౌడ్, బి జంగయ్య గౌడ్ ,శ్రీకాంత్ గౌడ్ ,బొమ్మగళ్ళ నర్సింలు, టైలర్ కృష్ణ, మహేష్, తడకల జంగయ్య, అబ్దుల్ గని తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోసీనియర్ కార్యకర్తకు గుర్తింపు ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసిన మిత్ర బృందం

నందిగామ నవంబర్ 24 ప్రభాత వార్త షాద్నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్ లో ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోడలు సౌమ్య వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహవేడుకలకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మిత్రులు సట్టివెంకట్ రెడ్డి, ధార యాదయ్య, విఠల్ గౌడ్, అబ్దుల్ గని, చిందం నరసింహులు, తిమ్మాపూర్ వెంకటేష్ గౌడ్ పలువురు హాజరై నూతన వధు వరులు సౌమ్యవిజయభాస్కర్ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యేను కలిసి పాత జ్ఞాపకాలను నెమరేసుకొని విందు వినోదాల్లో పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమికి అఖండ విజయాన్ని చేకూర్చిన ప్రజలకు దన్యవాదాలు

శంకర్‌పల్లి, నవంబర్ 24 ప్రభాత వార్త మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అఖండ విజయాన్ని చేకూర్చి మళ్లీ అధికారాన్ని కట్టబెట్టినందుకు మహారాష్ట్ర ఓటరు దేవుళ్లకు , శంకర్పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య శిరసాష్టంగా నమ స్కారములు తెలియజేశారు. వారు మాట్లాడుతూ దమ్మున్న మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచినందుకు , దేశాభివృద్ధి ధ్యేయంగా పనిచేసినందుకు యావత్ దేశం గర్విస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని దేశద్రోహ ,కుహనా ,లౌకిక పార్టీలను చావు దెబ్బ కొట్టి తగిన గుణపాఠం నేర్పినందుకు మరోసారి మహారాష్ట్ర ప్రజలను మనసారా అభినం దిస్తున్నాను అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా దక్కకుండా మహారాష్ట్ర ప్రజలు తీర్పునిచ్చారు అని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు అందరూ కలిసి ప్రచారం నిర్వహించిన అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన శాసనసభ్య లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోయే ముఖ్యమంత్రి, మంత్రులు ,అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఒక ఉన్నతమైన స్థితికి చేరుకుంటుందని, ప్రపంచంలోని దేశాలన్నిటికీ జవాబుదారీగా ఉంటుందని తెలిపారు.

కార్తీక వనభోజనాల మహోత్సవం

నిజాంపేట్, నవంబరు 24, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కౌసల్యకాలనీ రెడ్డి కార్తీకమాస వన భోజనాల మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, ఎన్ఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ కొలన్ సీతారాం రెడ్డి, కొలన్ యుద్దామ్ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, నవంబరు 24 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా 25వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి మద్యాహ్నం 1 గంట వరకు రంనాస్ పుర ఫీడర్, ఏజి కాలనీ ఫీడర్ పరిధిలో 11 నుంచి 12 గంటలు వరకు,సత్తర్‌బాగ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు,జూ పార్కు ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు,రషీద్ కాలనీ ఫీడర్ పరిధిలో 12 నుంచి 2 గంటలు వరకు,బిఎన్‌కె కాలనీ ఫీడర్ పరిధిలో 3 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అక్బర్ తెలిపారు.

నార్సింగ్ ప్రాంతంలో...

నార్సింగి, నవంబరు 24 ప్రభాతవార్త : విద్యుల్ లైన్ల మరమ్మతుల కారణంగా నేడు(సోమవారం) ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని కిస్మత్‌పూర్ ఏఈ మల్లేష్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11.కేవీ స్నేహితాహిల్స్ సబ్ స్టేషన్ పరిధిలో 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బండ్లగూడ ఎక్సైజ్ అకాడమి, అబ్బుదనగర్, సంధ్యానగర్, ఇందిరమ్మ కాలనీ, ఆదర్శ నగర్, మాచన్‌పల్లి, ఎన్‌క్లేవ్, వీరబ్రహ్మేంద్ర కాలనీ, ద్వారాకానగర్, భారతీ నగర్, యాదవ మిత్ర కాలనీ, డిడి కాలనీ, సాయిబాబానగర్, కాళీమందిర్, బ్యాంకు కాలనీ, మైఖేల్ కాలనీ, డాన్‌బాస్కో రోడ్డు ప్రాంతాలలో కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నామని వివరించారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ పేర్కొన్నారు.

నగర శివార్లలో బాలాపూర్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

తెరిచి ఉన్న హోటళ్లు, పాన్‌షాపులకు వార్నింగ్

సరూర్‌నగర్, నవంబరు 24 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వరకు తెరిచి ఉన్న హోటళ్ళు, పాన్ షాపుల వద్ద పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అర్ధరాత్రి వేళల్లో సంచరిస్తున్న వారిని సోదాలు చేసి కౌన్సిలింగ్ చేశారు. ఇన్స్పెక్టర్ సుధాకర్ తన సిబ్బందితో కలిసి పిఎస్ పరిధిలో శనివారం అర్ధరాత్రి సమయంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తెరిచి ఉన్న హోటళ్లు, పాన్ షాపుల వద్ద తనిఖీలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు హోటళ్లు, పాన్‌షాపుల వారు సమయాన్ని పాటించాలనీ లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా అర్ధరాత్రి సమయంలో ఏ పని లేకున్నా అనవసరంగా తిరిగే వారికి కౌన్సిలింగ్ ఇచా్చరు. నేరాల నియంత్రణకు అందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

10వ తరగతి విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులు రాబడుతున్న ఆర్జెడి

ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను బిరోహించాలి

-10 విద్యార్థులకు ఆర్జెడి సత్యనారాయణరెడ్డి

అల్లాదుర్గం, నవంబరు 24, ప్రభాతవార్త: విద్యార్థులు క్రమ శిక్షణతో ఇష్టపడి చదువుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడి) క సత్యనారాయణమూర్తి సూచించారు. శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గం, ముస్లాపూర్‌లోని జడ్పీహెచ్ఎస్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జెడి సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. ప్రణాళిక బద్ధంగా విద్యను అందుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎల్ఐపి, యెన్ఎసి, ఎండిఎం లాంటి అంశాలను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో 10లో చదువుకుంటున్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు జనార్ధన్, ఆంజనేయులు, శ్రీకాంత్, రాజేశ్వరరావు, రాజారత్నం, రుక్మిణి, క్రాంతి కుమారి, సంతోష్, దుర్గయ్య, యాదయ్య, అమృత, స్వరూప రాణి, ఫరీదా బేగం, సునీత, నాగమణి, నాగలక్ష్మి, ప్రతిభ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఉపాధ్యాయుడు ఎంపిక

నారాయణఖేడ్, నవంబర్ 24 ప్రభాతవార్త: నారాయణఖేడ్ మండల పరిధిలోని ర్యాలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎం.వినయ్‌కుమార్ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంఎ కయ్యాడు. సంగారెడ్డి జిల్లాలో ఈనెల 21, 22, 23 తేదిల్లో ఉపాధ్యాయుల విభాగానికి చెందిన ప్రదర్శనలో తాను చేసిన గణిత నమూనా లను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకునేలా వివరించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందారు. దీంతో సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. కాగా రాష్ట్ర స్థాయికి ఎన్నిక కావడంతో త

ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష

వికారాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త: జిల్లాలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ అర్హత పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి తెలిపారు. జిల్లాలో మొత్తం 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వికారాబాద్ పట్టణంలో 4, తాండూర్ పట్టణంలో2పరీక్షకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రాత పరీక్షకు 1026 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 975 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆమె తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో అన్నివసతులు ఏర్పాటు చేసి పరీక్షలను సజావుగా ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వ హించడం జరిగిందని డీఈఓ తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి 12,000 రూపా యలు చొప్పున స్కాలర్షిప్ వస్తుందని, వికారాబాద్ జిల్లాకు 74 స్కాలర్ షిప్స్ మంజూరయ్యాయని, పరీక్ష రాసిన విద్యార్థుల నుండి 74 మంది విద్యార్థులను మెరిట్ ప్రాతిపాదిక మీద ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపిక ప్రక్రియ మొత్తం రాష్ట్రస్థాయిలో జరుగుతుందని వికారాబాద్ జిల్లా ప్రభుత్వ పరీక్షల ఇన్చార్జి కె.రాంరెడ్డి తెలిపారు.

జాఫర్‌పల్లి అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తా

-పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

పరిగి రూరల్,నవంబరు 24, ప్రభాతవార్త: కెబిఆర్ పార్కుకు దీటుగా పరిగి, జాఫర్‌పల్లి అర్బన్ పార్కును అభివృద్ధి చేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగి మండలం జాఫర్ పల్లి ప్రాంతంలోని అటవీ శాఖకు సంబంధించిన 120 ఎకరాలలో 4 కోట్ల వ్యయంతో అర్బన్ పార్క్ అభివృద్ధికి ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాఫర్‌పల్లి అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ రావడం ఎంతో సంతోషకరమని, వాకింగ్ ట్రాక్ తో పాటు పచ్చదనాన్ని పెంచుతామని అన్నారు. కార్యక్రమంలో పరిగి రేంజ్ అటవీశాఖ అధికారిణి ప్రతిమరెడ్డి, అటవీశాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు లాల్‌క్రిష్ణ, హనుమంతు ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు పరశురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే ఐక్యత లక్ష్యం

ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

అద్దాలను అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఆమనగల్లు నవంబరు 24 ప్రభాతవార్త: సంపూర్ణ అంధత్వ నివారణను ప్రజలు బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంత పేదలకు సేవ చేయడమే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని, అర్హులైన ప్రతిఒక్కరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఆమనగల్ పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్ లో జరుగుతున్న ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి పరీక్ష శిబిరం ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది.రెండు రోజులుగా కొనసాగుతున్న కంటి శుక్లాల ఆపరేషన్ల లో57 మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్ మాట్లాడుతూ...ఉచిత కంటి శిబిరంలో ఈ రోజుతో సుమారు 4200 మందివరకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారని,వీరిలో 3000 మంది పేషంట్లకు కంటి పరీక్షలు, దాదాపు 2200 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు వారు వివరించారు.అలాగే ఇప్పటి వరకు 120 మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీ అవసరం ఏర్పడగా వీరందరికీ నవంబర్ 27వరకు ఆపరేషన్లు పూర్తి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, కొండల్ యాదవ్,రమేష్ నాయక్,మల్లయ్య, శేఖర్, యాదయ్య,శ్రీపతి, తరుణ్ స్వామి, శ్రీను, మహేష్, కాకిశివ,కళ్యాణ్‌లతో పాటు పాల్గొన్నారు.

ఎస్సీవర్గీకరణ న్యాయమైన డిమాండ్ తగ్గేదేలేదు

నవాబుపేట నవంబరు 23,ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్‌ని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు.30 ఏళ్ళ సుదీర్ఘ

మండల కేంద్రంలో సమావేశమైన ఎమ్మార్పీఎస్ నాయకులు

పోరాటమని వారన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల ప్రధాన కమిటీభవిష్యత్ కార్యచరణపై సమావేశమైయింది. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో ఒక్క మాదిలకే లాభం చేకూరదని అన్ని ఉపకులాలకు కూడా మేలు కలుగుతోందని వారు చెప్పారు. రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీ వర్గాలందరికీసమానంగా అందాలన్న సంకల్పం తప్పుకాదని దీనిని కొందరు వ్యతిరేకించడం సిగ్గుచేటని వారు అన్నారు. మాదిగలు, ఉపకులాలవారు చేతకాని వారని కొందరు ప్రగా ల్బాలు పలుకు తున్నారని ఇది ఒర్వలేనితనమని వారు విమర్శించారు. నాటినుండి నేటు వరకు కొందరే రిజర్వేషన్లను అపాదించుకున్నారని అందరు అనుభవించా లన్నది నేరం కాదని కొందరు వ్యతిరేకంగా వ్యవ హరించడం సముచితం కాదని అన్నారు. దేనికైనా తగ్గేదేలేదని హెచ్చ రించారు. పోరాటం కొత్తెమి కాదని వారు అన్నారు. కార్యక్రంలో ఎమా ్మర్పీఎస్ సినీ యర్ నాయకులు రవికుమార్‌మాదిగ, రత్నంమాదిగ, జాన ్‌మాదిగ, రాంచంద్రయ్య మాదిగ, యాదగిరిమాదిగ, పరమానందంమాదిగ, కుషయ్య మాదిగ, రాజుమాదిగ, సుధాకర్‌మాదిగ, బద్రిమాదిగ,అనీల్ మాదిగ, అంజయ్య మాదిగ, చంద్రయ్యమాదిగ, నర్సింలు,బుచ్చయ్య మాదిగ, బందయ్య మాదిగ,శివలింగంమాదిగ జి.నర్సింలు, పాల్గొన్నారు.

ఉత్తమ సేవా ఆవార్డు అందుకున్న మురళి

జిల్లెడుచౌదరిగూడ, నవంబరు 24,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మురళి ఉత్తమ సేవా అవార్డును అందు కున్నట్లు తెలిపారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఫిషరిస్‌కో ఆపరేటీవ్ సోసైటి చైర్మన్ సాయికుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మురళికి ఉత్తమసేవా అవార్డు ప్రశంసపత్రాలను అంద జేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్స్య సహకార సంఘం సభ్యులు, గ్రామస్తులు మురళిని అభినందించారు.

లారీ ఢీ కొని భర్త మృతి..భార్యకు గాయాలు

-యాదగిరిగుట్టకు వెళ్తుండగా ప్రమాదం

ఘట్‌కేసర్,నవంబరు 24, ప్రభాతవార్త: లారీ ఢీకొని ఒవ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయాలైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నుంచి ఒక దంపతులు బైక్‌పై యాదగిరి గుట్టకు వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టగా భర్త మృతిచెందగా భార్యకు తీవ్రగాయాలయా ్యయి. మన్నే లక్ష్మయ్య (55) తన భార్య నాగ జ్యోతితోకలిసిబైక్ మీద యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ్మస్వామి దర్శనానికి వెళ్తుండగా ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తావద్దఅతివేగంగా వచ్చిన లారీ (టిఎస్30టిఏ-3335) ఢీకొట్టింది. దీంతో లక్ష్మయ్యకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా భార్య నాగజ్యోతికి తలకు రక్తగాయాలు కాగా మేడిపల్లిలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈమేరకు ఘట్‌కేసర్ ఘటనా స్థలానికి చేరుకొని లక్ష్మయ్య మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుప త్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున ్నట్లు సీఐ వరశురాం తెలిపారు.

సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లీ దేవెందర్ ఎన్నిక

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ వెల్లడి

చేవెళ్ళ, నవంబరు 24, ప్రభాతవార్త: డిసెంబర్ 11,12వ తేదిలల్లో జరిగే సిపిఎం జిల్లా మమసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ అన్నారు.ఆదివారం చేవెళ్ల మండల కేంద్రం లోని అంబేద్కర్ భవన్‌లో సిపిఎం చేవెళ్ల డివిజన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లీ దేవెందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శిగా అల్లీ దేవెందర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై పోరాటం చేయడం కోసమే పని చేస్తున్నా మన్నారు. పేద ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై నిత్యం చర్చించి వాటి పరిష్కారా మార్గాలను వెతుకాలన్నారు. ఇళ్ల స్థలాలు, కార్మికుల సమస్య లపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. గతంలో ప్రజా ఉద్య మాలను అనేకం నిర్వహించామన్నారు.సిపిఎం చేవెళ్ల డివిజన్ కమిటి కార్య దర్శి అల్లీ దేవెందర్ మాట్లాడుతూ చేవెళ్ల డివిజన్‌లోపార్టీని బలోపేతం చేసేందుకు పాటు పడుతా మన్నారు. కార్యక్రమంలో పార్టీ సంఘాలనాయకులుప్రవీన్‌కుమార్, ప్రభు

సిపిఎం చేవెళ్ల డివిజన్ స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

దాస్,బేగరి అరుణ్‌కుమార్,ఎర్రవల్లిశ్రీనివాస్, స్వామి గౌడ్,బేగరితేజ, పవన్ కుమార్,జంగయ్య, జూబేర్, సాయిబాబా పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి

దేవాలయ కమిటీ సభ్యులు పొన్న సుధాకర్‌రెడ్డి, దోనూరి గోపాల్ కురుమ



సమావేశంలో మాట్లాడుతున్న దేవాలయ కమిటీ సభ్యులు

షాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త :దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని దేవాలయ కమిటీ సభ్యులు పొన్న సుధాకర్‌రెడ్డి, దోనూరి గోపాల్ కురుమలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా పున:నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయానికి తమవంతు ఆర్థిక సహాయంగా అదే గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పొన్న సుధాకర్‌రెడ్డి, రూ.75లక్షలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన దోనూరి గోపాల్ కురుమ రూ.31లక్షలు, దోనూరి విఠలయ్య రూ.11లక్షలు, మాజీ సర్పంచ్ అనంత్‌రెడ్డి రూ.11లక్షలు,సంఘారెడ్డి రూ.11లక్షలు, బండ ఆశోక్ రూ.9లక్షలు, వెంకట్‌రెడ్డి రూ.6లక్షలు, శేఖర్‌రెడ్డి రూ.6లక్షలు, దోనూరి శంకరయ్య రూ.5లక్షలు, జనార్దన్‌రెడ్డి రూ.5లక్షల చెక్కులను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్థులు శాలువాతో ఆయనను ఘనంగా సత్కారించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ ఆలయం అందరి సహకారంతోనే అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. పురాతన దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామన్నారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలన్నారు. ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత ఉంటుంద న్నారు. భగవంతునిపై భయం కాదు అమితమైన భక్తి ఉండాలన్నారు. అందరి సహకారంతోనే ఇప్పటి వరకు అభివృద్ధి చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దేవాలయంను పెద్ద ఎత్తున్న పునర్ నిర్మిస్తున్నందున ఆసక్తి గత వారి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి దైవ భక్తి, దేశభక్తి, పితభక్తి, సంఘంభక్తి ఉండాలన్నారు. మారుముల గ్రామా ల్లో ఇంతమంచిగా దేవాలయంను నిర్మించడం అభినందనీయమన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి తమకు తోసిన ఆర్థిక సహాయంను అందించా లన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మయ్య, సులోచనశేఖర్‌రెడ్డి, బొకులలింగం, ఆలయ కమిటీ నిర్వహకులు వెంకట్‌రెడ్డి,సాయిరెడ్డి, ముత్యాలరెడ్డి,హన్మంతు,ఆశోక్,గోపాల్‌రెడ్డి,మల్‌రెడ్డి,శశిదర్‌రెడ్డి, యాదయ్య, వేంరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జోగ్గురెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

కళ్యాణం.. కమనీయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంట పెళ్లి సందడి

హాజరైన స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు

షాద్‌నగర్, నవంబరు 24 (ప్రభాతవార్త) : పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన కోడలు వివాహ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూ వరులను వారు ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు నాయకులు, అధికారులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమ సహచర ఎమ్మెల్యేలతో పాటు మంత్రులు, తదితరులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ వివాహానికి మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ జడ్పీటీసీలు శ్యాంసుందర్ రెడ్డి, విశాల శ్రావణ్ రెడ్డి, పంది వెంకట్‌రాంరెడ్డి, నాయకులు సయ్యద్‌సాదిక్, సీనియర్ జర్నలిస్టులు ఖాజాపాష (కేపీ), భవానీ వేణు గోపాల్, రాఘవేందర్ గౌడ్, రమణ గౌడ్, అరుణ్ కుమార్, దార యాద ్యయ్య, రాజశేఖర్ గౌడ్, ఆర్‌కె రమేష్, ధరమ్‌పాల్‌సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, రఘు, మహ్మద్ అలీఖాన్ బాబర్, శ్రీకాంత్ రెడ్డి, కట్టా వెంకటేష్ గౌడ్, టీఎన్‌జీవో అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, యువ నాయ కులు జాంగారి రవి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి 18వ మహాపడిపూజ

అయ్యప్పస్వామి మహాపడి పూజా కార్యక్రమం జరిగిన దృశ్యం

శామీర్‌పేట, నవంబరు 24, ప్రభాతవార్త : లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో శ్రీఅయ్యప్పస్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమం ఘనంగ జరిగింది. ఆదివారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో గురుస్వాములు సత్యం గురుస్వామి, రాజు గురుస్వామిల ఆధ్వర్యంలో లాల్‌గడిమలక్‌పేట్‌కు చెందిన సొల్లూరు గురుస్వామి నిర్వహించిన 18వ మహాపడిపూజకుభారీసంఖ్యలో సన్నిదాన స్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని తిలకించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మదన్‌మోహన్ భజన మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో ఆట,పాటలతో అయ్యప్ప నామస్మరణతో సన్నిదానం మారుమోగింది. పూజా కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన స్వాములు విచ్చేసి పూజలో పాల్గొన్నారు. దీనిలో డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మాజీ సర్పంచు సి.శ్రీనివాస్‌రెడ్డి, పలువురు ప్రజా్ర పతినిధులు, నాయకులు, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు. ఆతరువాత స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు.

వాక్సర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

ఘట్‌కేసర్, నవంబరు 24, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ గురుకుల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సార చిన్న శ్రీనివాస్‌గౌడ్ ఎన్నిక అయ్యారు. గురుకుల్‌లో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వాకర్స్ చర్చించుకొని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన సార చిన్న శ్రీనివాస్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయనను వాకర్స్ శాలువాతో సన్మానించారు. అసోసియేషన్ పూర్తి స్థాయి కార్యవర్గాన్ని త్వరలో ఎంపిక చేస్తామని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఘట్‌కేసర్ గురుకుల్ వాకర్స్‌కు అవసరమైన సౌకర్యాలు, క్రీడా, వ్యాయామ సామాగ్రి ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈకార్యక్రమంలో రాజు, బాబు, సురేశ్‌యాదవ్, బాలక్రిష్ణ, ఈశ్వర్, శ్రీనివాస్‌రావు, మురళీగౌడ్, విజయ్‌గౌడ్, రవికాంత్, నాగేశ్వరరావు, అక్తర్, రాము, వంశీ, మురళీ, విజయ్‌కుమార్, సురేశ్, అరవింద్, రాజలింగ ం, గట్టయ్య, కిరణ్, ప్రభాకర్, కిట్టు, గణేశ్‌గౌడ్, హరిమోహన్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్, మేఘనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 24, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 18 వ సర్వసభ్య సమావేశం ఆదివారం అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగింది. ప్రస్తుత పాలకవర్గం కాల పరిమితి పూర్తికానుండటంతో ఎన్నికల త్రిసభ్య కమిటీని ఎంపిక చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు తెలిపారు. డిసెంబర్ 22వ తేదిన అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమిటీ సభ్యులుగా సాయి కుమార్, శృతి, రఫీలను నియమించినట్లు సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లా డుతూ ప్రస్తుత పాలకవర్గం అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో కాలనీ అభివృద్ధికి పలుచర్యలు తీసుకున్నట్లు సభ్యులు తెలిపారు.కాలనీలో పచ్చదనంతో పాటు పరిశుభ్రత, సోలార్ ప్లాంటు ఏర్పా టు, ఎస్‌టీపీ పైపులైన్ వాడుకలోకి తేవడంతో పాటు కాలనీలో ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందించి సేవలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలుఅంశాలపై పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అసో సియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి ఇందిరా ప్రియదర్శిని, భగవాన్ మిత్ర, సత్యనారాయణతో పాటు మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, కాలనీవాసులు మూర్తి, బి. వెంకట్ రెడ్డి, బి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

రమాసత్యనారాయణస్వామిని దర్శించుకున్న మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి



పూజలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న తదితరులు

తుర్కపల్లిలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన వైనం

శామీర్‌పేట, నవంబరు24, ప్రభాతవార్త : అలియాబాద్‌చౌరస్తా సమీపంలోని రమాసత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగ జరుగు తున్న పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లా ్రండ్డి పాల్గొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని అలియా బాద్ చౌరస్తా సమీపంలో ఉన్న సత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీక మాసం పూజల సందర్భంగ ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత తుర్కపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రారంభించారు. ఆ తరువాత గెనే మైసమ్మ జాతర కార్యక్రమంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలోమండలమాజీజడ్పీటిసిఎం.అనిత లాలయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి,బిఎన్‌రెడ్డి, టి.జగదీశ్వర్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, యూసుఫ్‌బాబ, మల్లేశ్, ఫనిరాజ్, వేంక టేశ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

93 శాతం సర్వే పూర్తి

జిల్లెడుచౌదరిగూడ,నవంబరు 24,(ప్రభాతవార్త): జిల్లెడుచౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు 93శాతం సర్వే పూర్తి అయిందని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఇన్యూమురేటర్లు సర్వే చేసినట్లు ఆయన పెర్కొన్నారు. ఇంకా సర్వే చేయించుకునని వారు ఉంటే ఈ నెల 26వ తేది వరకు తమ పూర్తి వివరాలను తెలియజేయాలని ఆయన తెలిపారు.మరింత సమాచారం కోసం 9032586071, 8688722846నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎఎంసి డైరెక్టర్

అర్బన్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

మాడ్గుల, నవంబరు 24,ప్రభాతవార్త : ఆమన్‌గల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీలో డైరెక్టర్‌గా మాడ్గుల గ్రామానికి చెందిన పల్లె జంగయ్య గౌడ్ నియమించిన సందర్భంగా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారా యణరెడ్డి మర్యాద పూర్వకంగా హైదరాబాద్‌లోని తన నివాసం లో కలసి ధన్యవాదములు తెలియజేశారు. తన ఎంపిక కు సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు టిపీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డిని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ భట్టు కిషన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూదిని కొండల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి ధన్య వాదములు తెలిపారు.కార్యక్రమములో విజయ్ డైరీ చైర్మన్ సాయిరెడ్డి, మాడ్గుల ఉపసర్పంచ్ మిద్దెరాములు, మసునవిష్ణు, నూనె పర్వతాలు ,కోణాపురం రమేష్, ఆరోగ్యరెడ్డి పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ సెంటర్‌ను పరిశీలించిన ఎంపిడిఓ



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

జిల్లెడుచౌదరిగూడ,నవంబరు 24,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ చే పట్టిన కులగణన సర్వే డాటా ఎంట్రి సెంటర్‌లను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సేవ రించిన సమాచారాన్ని కంప్యూ టర్‌లో ఎంట్రి చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ చూసు కోవాలని అన్నారు. కంప్యూ టర్‌లో జాగ్రత్తగ డాటా ఎంట్రి చేయడం వల్లన ప్రజలకు ఇబ్బందులు తలెత్తవని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హాన్మంత్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు సత్య నారాయణరెడ్డి, మహేష్, ఈజిఎస్ కంప్యూటర్ ఆపరేటర్ మధన్ తదితరులు ఉన్నారు.

ఎన్ఎంఎంఎస్ పరీ